ఆంధ్రభూమి వివిధ వాఙ్మయ సంపుటి

30-12 1962 ఆదివారం

ఆశోపహతులు

రచన: పద్మ

"బావా!" "బావా" మృదువుగా పెళ్ళిమాటలిచ్చింది అరుణ-జనరల్ హాస్పటల్‌లో నాలుగు రోజులనుండి జ్వరం తీవ్రంగా బాధపడుతున్న తన బావ శ్రీధర్‌ను

భారంగా కండ్లు తెరిచాడు- సుపరిచితముఖము- పెరిగిన గడము మానిన పోయిన అతని ముఖంలో ఆనందదేవత కాస్సేపు గంతులు వేసింది. అవలు అతన్ని జీవింప చేస్తున్నది అంటే అరుణ పైగల అతని ప్రేమే అయివుంటుంది. ఆమె లేనినాడు, తనకు కానినాడు శ్రీధర్ యిక ఈ లోకములో ఎవ్వరికీ పనికిరాడు- ఆమె మాటలు అతనికి మహాతీవ్రాద స్వరాలు- తేనె సోనలు -అలమైన "టానిక్కు"లు.

ఆమె వచ్చినందుకు సంతోషము వ్యక్తము చేస్తున్నట్లు కంటి రెప్పలు మిలమిల లాడాయి. "ఏలా వుంది బావా" స్టూలు మీద కూర్చుని అతనికి దగ్గరగా కూర్చుంటూ అడిగింది.

"మామూలే" చాలా హీన స్వరముతో జవాబిచ్చాడు.

"నీ కిలా సమాధానమివ్వడము బాగా అలవాటయ్యింది- ఈ దినము కొంత యింప్రూవ్‌మెంటు వుంది. నిన్నటికంటే కలిసి వచ్చాను. ఉదయము టెంపరేచర్ నూట రెండు డిగ్రీలట. మరో రెండు మూడు రోజులలో పూర్తిగా నార్మల్‌కు రావచ్చట- నైట్ డ్యూటీలో వచ్చే రాధ బాగా చూస్తుందా- అది నా క్లాసుమేటు-నీ గురించి మరీ మరీ చెప్పాను"

"ఏమని"? ఏమని చెప్పిందో గూడా తెలుసుకోవాలని ఆకాంక్ష- అరుణ మాటలు అతనికి అంతే-గంగా ప్రవాహంలా ఆమె మాట్లాడుతూంటే కేవలం తేలు తూలుతూ కూర్చుండవలసిందే- అందులో ఎంతో ఆనందమున్నది- అది అనుభవైకవేద్యమే కాని మాటలతో వ్యక్త పరచరానిది. కేవలము ప్రేమికులు ప్రేమ హృదయాలు అర్థం చేసుకోగల ఒక దివ్యానుభూతి.

"ఏమనా? బెడ్ నెంబరు 32 పేషంట్ వామేనకావ-చాలా అల్లరిబాబు బాగా తిండిలోకు చావునే రోగము తెచ్చుకున్నాడు- అందుకని హాస్పటల్‌లో ఉన్నన్ని రోజులైనా ఆకలి అంటే ఏమిటో చూపించి పుణ్యము గట్టుకోండి అని" గల గల వవ్వేసింది. మంచిరాసరి అనూంతంగా కొండలనించి గుణగుణ ధ్వనులతో పరుగెత్తింది. "నీనాలీ" ఘంటల స్వర్గము కాళ్ళిరులో పరవళ్ళు తొక్కుతూ మురిసిపోతుంది. అమావాస్య అర్థరాత్రిన నిండు వెన్నెల పరుచుకుంది - అతను నవ్వాడు.

"తర్వాత" కూతూహలంగా అడిగాడు

"తర్వాత ఏముంది- అనుభవంలోకి వస్తుంది గనుక డిస్ ఛార్జ్ అయ్యి ఇంటికి వచ్చాక పెండ్లయి. పిల్లల్ని కన్నాక గూడ ఆకలి విషయాన్ని మరిచిపోక మితంగానే తింటాడు" వచ్చే నవ్వును ఆపుకో ప్రయత్నిస్తూ క్రింది పెదవిని పంటికొనతో నొక్కిపట్టింది. ఎందుకో అతని ముఖము హఠాత్తుగా గంభీరంగా మారింది.

"బాగానే వుంది. మరి నాలాంటి నిర్భాగ్యునికి పిల్ల నెవరిస్తారు?" నెమ్మదిగా అన్నాడు.

"బావా! ఎందుకలా వదే వదే నిర్భాగ్యుణ్ణి అనుకుంటావు- నీలో ఏమి తక్కువైందని కేవలము లక్ష్మీదేవికటాక్షము తప్ప. ఎ. యు పి. లో కాలేజీ పస్ట్ వచ్చిగూడ డబ్బులేక మెడిసిన్‌కు బదులు వెధవ బి. ఎస్. సి. చదివావు- పోనీ బి. ఎస్. సి లో క్లాసు వచ్చినందుకు ఎం. ఎస్ సి. యైనా చదవడానికి వీలు చిక్కవద్దూ-నాన్నగారు బలవంతంగా గుమస్తాగిరిలో ప్రవేశపెట్టారు- అయితేనేం బావా నిన్నాకనాడు ఆంధ్రదేశాన్నే మెప్పించే గొప్పవాడివి కాలో కావు- నీ రచన లుండని గృహము కనిపించదు. ఇకనీ జీవిత భాగస్వామి గురించి అంటావా - నేను పుట్టగానే అన్నారట - అదో శ్రీధర్‌కు భార్య పుట్టిందని మన చిన్నవాడుగూడ అందరూ అలాగే అనేవారు - కాలక్రమాన కోర్టు తగాదాలలో మీ ఆస్తి అంతా తుడిచిపెట్టుకు పోవడము - మామగారు ఆత్మహత్య చేసుకోవడము - దిక్కులేని అత్తయ్య, నీవు మా ఇంటికి రావడము జరిగింది. ఇప్పుడు నీవు బీదవాడవే - తెలుసా!"

"అదేమిటి?"

"అదిఅంతే. నీవే చెప్పివుంటావు- నేనోరచయితనని-"అరుణ"అను పేరుతో తరుచుగా కథలు వ్రాస్తూంటానని- దానితో ఆమె నా "ఫ్యాన్" అయిపోయిందనుకో. నా కథలంటే బోలెడుఇష్టమట- మొత్తముమీద కళాహృదయం"

"నీవు కథలంటే జ్ఞాపకము వచ్చింది- ఒకప్పుడు వ్రాసావే "ఆశోపహతులు" అను నవలను-దాన్ని ఉగాది నవలా పోటీలకు "ఆంధ్రవాణి" పత్రికకు పంపిస్తున్నాను. "ఫైయిర్" చేయటం అయిపోయింది - పోస్టు చేయడము మిగిలిపోయింది. రేపే ఎక్స్‌ప్రెస్ డెలివరీలో పంపిస్తాను-పరిగా గడువు తేదీకి ముట్టుతుంది నీకు తప్పక ప్రథమ బహుమతి వస్తుంది పారితోషికము వెయ్యి రూపాయిలేగాక అదే పత్రికలో సబ్ ఎడిటర్ పోస్టుగూడ లభిస్తుంది"

"ఉద్యోగము కూడానా!"

"అవును అయితే అది మన యిష్టం. ఇష్టపడితేనే. జీతంకూడా రెండువందల యాభై రూపాయిలట. అయినా తెలుగు రచయితల్లో అంత జీతంగల ఉద్యోగాన్ని వద్దనేవాడు ఉన్నాడంటే కాస్త ఆశ్చర్యమే"

"నిజమే కాని అనూ - అప్పటివరకు నేను బాగువడతానంటావా" జాలిగా అడిగాడు-అంతవరదాకా ఎందుకు బావా-మరో వారంరోజుల్లో ఆరోగ్యవంతునివై, దొంగతనంగా క్లాసులు ఎగ్గొట్టి ఎక్కడెక్కడో కలుసుకోమని నన్ను చంపుక తినవూ" చిలిపిగా సమాధానమిచ్చింది.

అతనేమీ అనలేదు బహుశ లోలోపల భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వుండి వుంటాడు-తన అదృష్టాన్ని లాగుకోవద్దని.

తనతో తెచ్చిన రూపాయల్లో ఒకటి పై పొరతీసి చక్కగానొసి యిచ్చింది. మౌనంగా ఏదో ఆలోచిస్తూ తిన్నాడు. మొత్తంమీద మధ్యాన్నమునించి చెంపరేచరు అనలేదు-లేకపోవటముచే బాగుగా గూడు కుదురుసాగినే వున్నాడని చెప్పాలి.

అరుణ "స్వీపరు"ను పిలిచి వాడికో రూపాయిచ్చింది - బాబుగారిని జాగ్రత్తగా కనిపెట్టాలని, ఎప్పుడు పిలిస్తే అప్పుడే అన్ని పనులను వదులుక పరుగెత్తుక రావాలని బట్టలు కుళ్ళముగా వుండునటుల చూడాలని చెప్పింది - ప్రక్క బెడ్‌ల పేషంట్లు కాస్త వయసు మళ్ళినవారు-అంత సీరియస్ కేసులు గూడ కావు-వారితోగూడ చెప్పింది- జ్వర తీవ్రతతో ప్రక్కమించి లేచిపోవడానికి ప్రయత్నిస్తుంటాడు. వెంటనే సిస్టర్‌తోచెప్పి డాక్టరుకు కబురు చేయించమని.

"అయినవా నీఅప్పగింతలు"నవ్వుతూ హృదయంలో ఆమె తనపట్ల తీసుకునే శ్రద్ధానక్తులుచూస్తూ సంతోషసాగరములో మునిగి తేలుతూ అన్నాడు.

"ఎప్పటికి పూర్తి కావుబావా - నేనే నిదగ్గరవుండి సేవే చేస్తేగాని తృప్తి లభించదు-కాని నాకా భాగ్యములేదు- ఇప్పటికే ఆలస్యమయ్యింది-మరి వెళ్ళాస్తాను బావా - చివరిపిరియడ్ ఎగ్గొట్టి యిలా వచ్చాను-కాస్త ఆలస్యమయితే అమ్మ అనుమానముతో చస్తుంది - నిన్నటినే అడిగింది "ఏమే హాస్పటల్ వైపు వెళ్తున్నావా ఏమిటి" అని- తిరిగి రేపు సాయంత్రము మూడు గంటలకు మామూలుగా వస్తాను."

వెళ్ళలేక వెళ్ళింది - ఆమెవైపే చూస్తూ చాలాసేపు ఉండిపోయాడు శ్రీధర్. రోజులు గడుస్తున్నవి. తక్కువైనట్టే తక్కువై జ్వరం తిరిగి విజృంభిస్తుంది. డాక్టర్లకే అర్థము కావడములేదు - ఏమి టీవిచి తప్పు కేసుఅని-సర్వశక్తులు ధారపోసి వారి డాక్టర్ విద్య అనుభవముతో రోగాన్ని జయించాలని చూస్తున్నారు.

అరుణ రోజూవచ్చి వెళ్తుంది-ఈ సంగతి ఇంట్లో ఎవరికీ తెలియదు. శ్రీధర్ తల్లి ఇంట్లో పనివాన్ని వెంటబెట్టుకుని నాలుగైదుసార్లు వచ్చినది-ఎవరూ సహాయములేనిది ఆమె ఎక్కడికీ వెళ్ళలేదు- శ్రీధరే అన్నాడు ఎప్పుడో తప్పించి మరీ మరీ రావద్దని అరుణ తల్లి దండ్రులు మాతరము హాస్పటల్ వైపు కన్నెత్తి చూడలేదు.

వెలరోజులు గాటిపోయినవి. ఆరోజు సోమవారం- రెండవ శనివారం, ఆదివారం వరుసగా రావడముతో రెండు రోజులు కాలేజికి సెలవులుగనుక అరుణ ఇంట్లోనే వుండిపోవలసివచ్చింది. హాస్పటల్ వెళ్ళి శ్రీధర్‌ను చూడడానికి ఏమాత్రం వీలు కలుగలేదు. తల్లిని తప్పించుకుని బయటపడడం మామూలు మాట కాదు.

క్లాసులు ఇరుగుతున్నా మనస్సు శ్రీధర్ వైపే పరుగెత్తుంది. ఏలావున్నాడో - అయినా రాధ డేయ్యూటీలోకి వచ్చింది. పర్వాలేదు. తన స్వంత అన్నయ్యలాగా పే చూసుకోగలదు-ఏలాగయినా ఇంటర్‌వల్ నించి వెళ్ళిపోవాలని నిశ్చయించుకుంది-మరొక పదిహేను నిముషాలయితే, గంట కొడతారనగా పోస్ట్‌మ్యాన్ వచ్చి లెక్చరర్ పర్మిషన్‌తో తనను బయటకుపిలిచి కొలిగ్రాం అందించి వెళ్ళాడు. "పోటీ నవలలలో ఆశోపహతులు" ప్రథమంగా వచ్చింది- పంపాదకుల అభినందనలు" క్లాసులో పుస్తకాలు అలాగే వదిలేసి పరుగెత్తి రిక్షా చేసుకుని హాస్పటల్ కు వెళ్ళింది- ఎంత సంతోషవార్త - బావ విని మురిసిపోతాడు-ఉద్యోగము గూడ లభిస్తుంది. ఇంకేం- అమ్మానాన్నలకు చెప్పకుండగనయినా తను శ్రీధర్‌తో మద్రాస్ వెళ్ళిపోవచ్చు - ఆనందము కట్టలు త్రెంచుకుని ప్రవహించింది.

వార్డులోకి తొందరగా నడిచింది. అరె! బెడ్ ఖాళీగావుందే - ఎక్కడికి వెళ్ళి ఉంటాడు- వెనుదిరిగింది- రాధ.

"రాధా! రాధా! బావ ఎక్కడికి?" ఆ ప్రశ్నలో ఎంత ఆతృతలని- "సారీ! అరుణా ఈ విషాదవార్త నానోటినించే చెప్పవలసివస్తుందనుకోలేదు — శ్రీధర్ రాత్రి...."

మాటలు పూర్తి కాలేదు "బావా!" విరుచుక పడిపోయింది.

"అరుణా! అరుణా! "గాబరాతో పిల్చింది రాధ - కాని అప్పటికే ఆమె పిలుపును అందుకోలేనంత దూరానికి వెళ్ళిపోయింది.

చేతిలో టెలిగ్రామ్- ఆశోపహతులు అభినందనలు- కాని ఆ ప్రత్యక్ష ఆశోపహతులకు బహుమతి-రాధ కంటిలోని కన్నీళ్ళు. అరుణా-నీవు ధన్యురాలవు - మీదే పవిత్రమైన ప్రేమ- మనస్సులోనే జోహారులర్పించింది రాధ

కొత్తహారా చిత్రం

"జాతీయ రక్షణనిధికి డబ్బువసూలుకై బొంబాయిలోని ప్రజలు "విజయానికవుట" చేయటం, 27 రోజులు తమ ఆశ్రమణకింద వుంచుకుని సైహారా బొమ్మలాలో త్రివర్ణ పతాకం ఎగురటం, భారతవార్తాచిత్రంలో చూపబడినాయి. డిసెంబరు 28న దేశమంతటా ఈవార్తాచిత్రం విడుదల చేయబడింది. విక్టోరియా జూబిలీ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ ప్లాటినం జ్యూబిలీ ఉత్సవాలు, భారతీయ విద్యాభవన్ రజతోత్సవాలు ఈ దేశంలో తొమ్మిది రోజుల పర్యటనకు గాను యుగోస్లావియా ఉపాధ్యక్షుడు శ్రీ ఎడ్వర్డ్ కార్డెల్ ఢిల్లికి రావటం, జాతీయ రక్షణనిధికి డబ్బువసూలుచేయటానికి బొంబాయిలో సమరసంగీత ప్రదర్శనం, గోవాలో తొలిస్వాతంత్ర్య దినోత్సవాలు గూడా ఈ వార్తాచిత్రంలో చూపబడినాయి.

జాతీయ రక్షణ కృషిలో గ్రామీణ కార్మికుల తోడ్పాటు

డిఫెన్సు లేబర్ బ్యాంకు- నిర్మాణం, నిర్వహణ

మన గ్రామాలలో చెల్లా చెదురుగా అసంఘటితంగా మన మొత్తం జనాభాలో సుమారు ఇరవై మూడుశాతం గ్రామీణ కార్మికులున్నారు. వీరికి ధారావాహికంగా పని దొరకదు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని యథోచిత కృషి సాగించుటకు వీరిలో ఉత్సాహం ఉన్నా దీనికి తగిన ఆదరణ లేదు పొట్టకూటికి యీ కార్మికులు నాగరిక ప్రాంతాలకు వలస రావటంలో ఆయా ప్రాంతాలలో సమస్యలనేకం అవుతున్నాయి, గ్రామీణ వ్యావసాయక జనాభా మూడింట రెండు భాగం గల మన దేశంలో సాధ్యమైనంత వరకూ యీ గ్రామీణ జనాభాను గ్రామాలలో ఉండేటట్లు చేయుట మే మంచిది. ఈ లక్ష్యం నెరవేరాలంటే నాగరిక ప్రాంతాలలో యీ జనాభాకు లభించే సదుపాయాలలో ముఖ్యమైనవన్నీ పల్లె పట్టులలో లభ్యమయ్యే రీతిగా మన పల్లలను తీర్చి దిద్దాలి. ఈ అవసరాలలో ముఖ్యమైనది వృత్తి రోజూ కూలి చేసుకునే కార్మికునికి కూలికి పనిదొరికే పరిస్థితులను కల్పించుట ప్రభుత్వానికి నాయకులకూ వారి ప్రణాళికలకు ముఖ్యధ్యేయం. దీనికి గ్రామంలో అధికోత్పత్తికీ, అవసరాలుతీరేదీ వనరుల ఉత్పత్తికి కృషిజరగాలి. ఇందులో గ్రామాభివృద్ధి ఇమిడి ఉంది. గ్రామాభివృద్ధిలో పాల్గొనే గ్రామీణులుగూడా అభివృద్ధి పొందుతారు, గ్రామాభివృద్ధికి ఆయా గ్రామీణులద్వారా సాధించుటే అల్ప వ్యయముతోనూ త్వరితంగానూ జరిగే పని. ఈ కార్యక్రమంవల్ల ఆయా గ్రామాభివృద్ధి పనులలో పనిచేసినందువల్ల గ్రామీణ కార్మికులు ఆర్థికలాభాన్ని కూడా పొందుతారు. ఈ పద్ధతిలో ఇటు గ్రామాభివృద్ధి కార్మికులకు పనీ రెండూ లభిస్తాయి. ఈ లక్ష్యాన్ని సాధించేదే డిఫెన్సు లేబరు బ్యాంకు.

డిఫెన్సు లేబరు బ్యాంకు నిర్మాణం - నిర్వహణ

గ్రామ పంచాయతీ చట్టం ప్రకారం ఏర్పడ్డ గ్రామ సభగాని, లేదా గ్రామంలోని జనాభా యావత్తుగాని సమావేశం కావాలి ఈ మొదటి సమావేశం రాబోయే రిపబ్లిక్కు దినంనాడు జరగాలి. ఈ సమావేశంలో గ్రామీణ వాలంటీరు దళాన్ని ఏర్పాటు చేసుకుంటారు. ఈ డిఫెన్సు లేబరు బ్యాంకు యీదళంలోని ఒక అంగమే! గ్రామాభివృద్ధికి నెలలో ఒకరోజు తనకు వచ్చే కూలిని గ్రామాభివృద్ధికి యివ్వగల కార్మికుల జాలితా తయారు చేయాలి. ఒక వేళ కూలి రొఖ్ఖం యివ్వకుండా ఒకరోజు శ్రమదానం చేయగలవారి జాలితాకూడా తయారు చేయాలి. ఇందులో శ్రమదానం చేయగల కార్మికులను జట్లుగా ఏర్పాటు చేయాలి. గ్రామంలోని రేట్లను బట్టి ఇలా ఒక రోజు శ్రమవలన చేరేమొత్తాన్ని, శ్రమదానం చేయలేక రోజుకూలిని నగదుగా చెల్లిస్తే వచ్చే మొత్తాన్ని మొత్తం తెల్పుకోవాలి. దీని ఫలితంగా గ్రామంలో వినియోగించగల పెట్టుబడి మొత్తం, పనిచేసినవారికి చెల్లించవలసిన లేదా పొచ్చించవలసిన మొత్తం అంటే జమా ఖర్చు యీ రెండూ తెలిపోతాయి. వ్యావసాయిక అధికోత్పత్తి మొదటి లక్ష్యం. దీనికి అదనపు మెట్టవ్యవసాయం. ఎరువుల తయారీ. భూసార రక్షణ, చిన్న నీటి వనరుల మరమ్మత్తు, సాంద్ర వ్యవసాయ పథకాలూ ఎక్కడెక్కడ ఏయే భూములలో చెయ్యాలో నిర్ణయించుకుని ఒక పని జాలితాను తయారు చేసుకోవాలి. గ్రామంలోని రైతాంగానికి అవసరమయ్యే పనులనుకూడా వాటికి ఖరీదు కట్టి కంటాక్టు చేసుకోవాలి. ఆయా రైతులు తమతమ పనులు యీబ్యాంకు జట్లు చేసినందుకు డబ్బు జమ కట్టాలి. ఇందులోని ఒకరోజు కూలి ప్రతినెలా మొత్తం నిధికి జమ అవుతుంది. ఈ రకంగా అధికోత్పత్తికి కావలసిన పనులను పట్టిక చేసుకుని యీజట్లకు ఆయాపనులను అప్పగించాలి.

బ్యాంకు విధులు

విధులు రెండుకాలాలలో ఉంటాయి. రొఖ్ఖం, శ్రమదానం.

రొఖ్ఖం జమల క్రిందికి యీదిగువ పద్దులు చేరుతవి:-

1. శ్రమదానం చేయలేక నెలకొక రోజు కూలిని జమకట్టిన బావతు,
2. బ్యాంకు జట్లు పనిచేసిన గ్రామీణ అభివృద్ధి పనులలో నిలువ అయిన లాభాలు.
3. రైతులకు దరి పంచాయితీలకూ అవసరాలకు శ్రమదానం జట్లు పని చేయగా వారి కూలినుండి మిగిలిన సొమ్ము
4. గవర్నమెంటు వారు గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు పంచాయితీలకు ముట్టచెప్పే సొమ్మును వ్యయపరచకుండా, శ్రమదానం మూలంగా మిగులుచున్న మొత్తాలు.

శ్రమదానం ఖాతా మరొకటి.

ఉద్యోగ పరివర్తన నిధి

శ్రమదానం ఎక్కువమంది ఎక్కువ రోజులు చేసిన కొలదీ దీనివిలువ సొమ్ము రూపంలో యీ బ్యాంకులో పెరుగుతూ ఉంటుంది. ఇలాగ యీనిధిని పెంచి దీనిని గ్రామీణ కార్మికులకు ఉద్యోగ సాధనకు వినియోగించవచ్చును. ఈనిధిని వినియోగించి పెద్దపెద్ద కట్టడపు పనులు వామనని చరిత్ర చెప్పక తప్పదు: సర్వోదయం సిద్ధించుగాత.

జాతీయ రక్షణ

గ్రామాలు అభివృద్ధిఅయి, వ్యావసాయికోత్పత్తులు పెరిగినానాడు జాతీయాదాయం పెరిగి ప్రజానికం సుఖితం అవుతుంది. పుష్టిని సంతరించుకున్న జాతి ఆత్మరక్షణను చేసుకుంటుంది. ఆయుధాలుమాత్రమే జాతిని రక్షించలేవు. ఆ ఆయుధాల వినియోగంలో జాతి దివాలా తీసినానాడు జాతీయ జీవనం దుర్భరమై పరాభితులమౌతాము. గ్రామరక్షణే జాతీయరక్షణ. ఒక్క దురాక్రమణ దారులనుండి రక్షించుకొనుటే జాతీయ రక్షణకాదు. ఆకలి, పేదరికం, నిరుద్యోగం వీటినుండి రక్షించుకొన్నవాడు దురాక్రమణదారుని అవలీలగా నెట్టగలం: తుర్కిషిలో గ్రామీణ కార్మికులకి అవకాశం లభించింది. దీనిని సద్వినియోగం చేసుకుంటే జాతీయ రక్షణలో తమ పాత్రను నిర్వహించిన వారవుతారు:

కార్మికనాయకుల కర్తవ్యం

కార్మికనాయకులంతా గ్రామాలకు చెందినవారే: ఒక్క పారిశ్రామిక కార్మికుల అభివృద్ధి పొందినంత మాత్రాన దేశానికి అధికోత్పత్తి కాజాలదు, ఈ గ్రామీణ కార్మికుల కృషిని మేళవించి వారిని అభివృద్ధిపరచినవాడే అన్ని రంగాలలో అభివృద్ధి గోచరిస్తుంది. కార్మిక నాయకులీకార్యక్రమాన్ని చేపట్టాలి. మూడున్నరకోట్ల జనాభాగల మన రాష్ట్రంలో రెండున్నర లక్షలమంది మాత్రమే పారిశ్రామిక కార్మికులు. మన రాష్ట్రంలో కార్మికోద్యమంలో ప్రత్యక్షంగా పని చేస్తున్నవారు సుమారు రెండువేలమంది కార్మికోద్యమ కార్యకర్తలున్నారు. వీరుకాక పరోక్షంగా కార్మికోద్యమంలో పనిచేస్తున్నవారు సుమారు వెయ్యిమంది వున్నారు. వీరంతా కలిసి కనీసం వెయ్యి గ్రామాలలో యీ బ్యాంకులో సక్రమంగా నిర్వహింపబడునట్లు పని చేస్తే సుమారు పదిలక్షల గ్రామీణ కార్మికుల అభివృద్ధికి కృషిచేసిన వారవుతారు ఈ అవకాశాన్ని వినియోగించుకొనక తమది కాదన్నట్లు కార్మికోద్యమ కార్యకర్తలు జారవిడుస్తే వారికి కార్మికోద్యమము ధ్యేయము. కాక అనకాళ వినియోగించి పెద్దపెద్ద కట్టడపు పనులనూ, మరమ్మత్తు పనులనూ, పరిక్రమించుటంగా కన్పించవు. వ్యవసాయం మనకు జాతి వ్యాప్తమైన వృత్తి కాబట్టి, మన దేశ జనాభాలో నాలుగింట మూడు వంతుల మందికి ఇది జీవనాధారంగా వుంది కాబట్టి ఇది మన దేశీయులభావాలలో, సాంఘిక సంప్రదాయాలలో, సాంస్కృతిక విధులలో సమ్మిళితం చెంది సుదృఢమైపోయింది. మన ఇతర వృత్తులలో వచ్చిన మార్పులు దీని ప్రభావమును తగ్గించలేక పాయ్యాయి.

రైతు తన వృత్తికి అంటిపెట్టుకొని వుంటున్నాడంటే, నేలను నమ్ముకొని జీవిస్తున్నాడంటే అందుకు అతను భారతదేశ కృషిక సంప్రదాయంలో లీనమైపోయింది. మన నేల మన రైతు అభిమాన ప్రదమైనదో వ్యవసాయంకూడా అంతే ఆధునిక కాలంలో మన దేశంలో వివిధ రంగాలలో ఎన్నో మార్పులు వచ్చినప్పటికీ మన వ్యవసాయం కూడా అనేక మార్పులకు లోనైంది. అయితే ఈ మార్పులు పైకి ప్రస్ఫుటంగా కన్పించవు. వ్యవసాయం మనకు జాతి వ్యాప్తమైన వృత్తి కాబట్టి, మన దేశ జనాభాలో నాలుగింట మూడు వంతుల మందికి ఇది జీవనాధారంగా వుంది కాబట్టి ఇది మన దేశీయులభావాలలో, సాంఘిక సంప్రదాయాలలో, సాంస్కృతిక విధులలో సమ్మిళితం చెంది సుదృఢమైపోయింది. మన ఇతర వృత్తులలో వచ్చిన మార్పులు దీని ప్రభావమును తగ్గించలేక పాయ్యాయి.

రైతు తన వృత్తికి అంటిపెట్టుకొని

వేదుల జగన్నాథరావు
(రాష్ట్రజాతీయ కేంద్రీయ యూనియన్ కాంగ్రెస్-ప్రధాన కార్యదర్శి.

డా. రామ్‌సుభాగ్ సింగ్
(కేంద్ర వ్యవసాయ మంత్రి)

(మిగతా 6వ పేజీలో)

కథానిక

చైతన్య స్రవంతి:

సడలే సత్యాలు

"ఒంటరి తనంతో బాధపడుతున్నాం. అతి ఒంటరిగా బాధపడుతున్నాం, అనుకుంటాం కదా! అప్పుడైనా కనీసం నాకు నేను, నీకు నీవు ఉండి తీరుతాం కదా! కాని ఒక్కొక్క క్షణం ఎవరికి వాళ్ళం కూడ ఉన్నట్టుగా అనిపించదు. నాకు నేనే ఏమీ తెలియని స్థితిగా ఉంటుంది. నా ఉనికే నాకు పొడగట్టదు. "నిన్ను నీవే అనుమానించు" అని బిడుకృష్ణమూర్తి గారు అనే దిందుకేనా?

నాకు నేను లేనప్పుడు నాఅనుభూతులన్నీ, నా కష్టసుఖాలన్నీ ఎవరిపరమవుతాయి? నీ పరమేనా? నీకు నీవు లేనప్పుడు నీ వన్నీ నా పరమవుతాయేమో. అయితే....ఇవేమీ మనసుకు పట్టని క్షణం ఏదో అంతా అయోమయంగా, మైకం కమ్మినట్టుగా ఉంటుంది. పిచ్చి పిచ్చిగా, ఒంటరిగా, ఏదో అగాధాలకు కూరుకుపోతున్నట్టు, మింటి కెగుస్తున్నట్టు.... ఇంకా ఎలానో ఉంటుంది....ఆ అనుభూతిని మాటల్లో చెప్పడం ఎలా!....

కొన్ని కొన్ని క్షణాల మాటల కందని మహత్తరానుభూతుల్ని హృదయమే పొదువుకుని ఆఘ్రాణించాలి....

బాధ నిర్ధారించవచ్చు....ఆనందాన్ని అనుభవించవచ్చు .... వివిధానుభవాలను పొందవచ్చు. భయంకర స్వరూపాన్ని చూచిభయపడవచ్చు. హృదయవిదారక దృశ్యాన్ని చూచి వెతచెందవచ్చు.... మృదుత్వపు హాయిని నున్నితంగా మనసులోకి కరిగించుకోవచ్చు....ఉధృత సుఖ తరంగాలపైన ఓలలాడవచ్చు.... కాని శూన్యాన్ని ఏం చేసుకోవాలి? అందులో ఏంఉందని, దేనిని ఎలా అనుభవించాలి?....అందుకనేశూన్యాన్ని, పరిస్థితిని తప్పించుకోవాలని అనిపిస్తుంది.... కాని అది విఫలప్రయత్నమేఅయితే?.... పోనీ దానిని అధిగమించే మార్గమైనా తెలిస్తే బాగుండును ....నేను మగతలో మాట్లాడే మాటలకి ఎక్కడినుంచో ఎవరో, ఏదో బదులు పలుకుతున్నట్టుగా ఉంటుంది.....ఎక్కడిమంచో కాదు వాళ్ళోమంచే వినిపిస్తున్నట్టుగా ఉంటుంది మరో క్షణం.

అయితే నాతో నేనే మాట్లాడుకున్నానా? నాతో నేను మాట్లాడుకోవడమే నీతో నేను మాట్లాడడమా? అన్నింటికీ సమాధానంగా మాటలు.... లాంటి చిరునవ్వుని వినురుతావు. ఆ విసురుకి నేనెటో, ఎక్కడో పడి తిరిగి నీ చిరునవ్వులోని మాటల్ని మనసం చేసుకుంటూ దారీ డొంకా లేనిచోట బాటని వేసుకుంటాను....ఇలాగే ఎప్పటికప్పుడు నీ విసురికి ఎక్కడెక్కడికో పడి కొత్తకొత్త బాటల్ని వేసుకుంటూ ఉంటాను....నిజం చెప్పనా?.... నాకు ఏ బాటకాబాటే; ఎక్కడికక్కడే ఉన్నట్టనిపిస్తుంది....అయినా ఇంకా ఏదో వెలితి ఇంకా కనుగొనవలసిన బాటేదో ఉన్నట్టుగా అనిపిస్తుంది. తీర్చుకున్న కొద్దీ దాహం ఎక్కువవుతూ ఉంటుంది.....

నా కలలకీ కలవరింతలకీ అర్థం ఏమిటి? అవెందుకు ఎస్తున్నాయి? శారీరకంగానూ. మానసికంగానూ పూర్తిగా శ్రమించి ఆదమరచి నిద్రపోయిన నాడు నిద్రలో కల రాకపోతే దాని కర్థం ఏమిటి? అలాంటప్పుడు మనసు ఆత్మకూడా ఆదమరచి పూర్తి విశ్రాంతిని పొందుతున్నాయనా? ఒక్కొక్కసారి నిద్రలో అన్నీ కలలే.... అంటే అప్పుడు శరీరం మాత్రమే నిద్రించి, మనసు, ఆత్మ మేలుకొని ఉన్నాయనా!

మరి చాలా సార్లు కన్నుమూయకుండా నిద్రపోకుండానే కలలొస్తాయే! మరి ఈ కలలేమిటి? వీటిని ఊహలు, భావనలు అని అనాలా?.... ఎందుకో కేవలం అలానే అనబుద్ధి కావటంలేదు వాటిని.ఎందుకో ఇంకాఇంకా లోతుగా, భారంగా, నా శక్తిని మించి ఏదో సూచిస్తూ, జీవన గమనంలో మార్గాన్ని చూపిస్తున్నట్టుగా ఉంటాయి.....నాలో పొడసూపుతున్న ఈ సందేహాలను గురించి ఇంకా ఇంకా ఆలోచించు, భావించు "అని అదేశించి నన్ను ఊహాలోకంలోకి తోస్తాయి....

అసలు ఈ కలలు నా కెందుకొస్తున్నాయ్? నీకూ వస్తాయా?.... "ఆలోచించు....సమాధానం కూడా నీకే తడుతుంది. ప్రశ్న ఏవైతే నీలో తలెత్తుతుందో, సమాధానం కూడా నీలో నీకే తడుతుంది" అంటావు.... కాదనను ఏదో సమాధానం తడుతుందనుకో, అది సరి అయినదీ అవునో కాదో తెలిసే దెలా?

"అదీ నీకే తెలుస్తుంది....నీకే సమాధానం తడుతుంది.అది నీ మనసుకి వచ్చి నిన్ను తృప్తిపరచగలిగినన్నాళ్ళు అంతవరకూ అది సత్యమే...."అది సరే.... అయితే మరికొంత కాలానికి అప్పుడు సత్యమని పించిందితృప్తినివ్వకపోతే? నచ్చకపోతే?

"ఇంకా అన్వేషిస్తావ్.... మరో సమాధానం తడుతుంది....అలా సాగుతూనే ఉంటుంది అనంతయాత్ర.ఎక్కడికక్కడే సత్యం ఉంది....కుదురుకున్న సత్యాలు కొద్దికొద్దిగా వెనకకివడలుతూ కొత్తగా కుదురుకుంటున్న సత్యాలకు చోటునిస్తూ ఒక దాని వెనుక ఒకటి ఒకే తీగలో అమరిన ముత్యాల హారంలా సాగుతూ ఉంటుంది...."

అయితే వెనుతిరిగి చూస్తే చివరి సత్యాల తోరణంలో చివరి సత్యపు విత్తనం మొదటి సత్యంలోకూడ లీలగా పొడసూపుతుంది కదూ!.... అందుకనే నా కలలు కరుగుతూ, నా సత్యాలు వడలుతూ ఉంటాయి కాబోలు.

వి. యస్. రమాదేవి

గ్రామ సీమలలో మన కర్తవ్యం

మన భారతదేశంలో అన్నిటికన్న ప్రాచీనమైన వృత్తి వ్యవసాయం. ఇది మన సాంప్రదాయంలో లీనమైపోయింది. మన నేల మన రైతు అభిమాన ప్రదమైనదో వ్యవసాయంకూడా అంతే ఆధునిక కాలంలో మన దేశంలో వివిధ రంగాలలో ఎన్నో మార్పులు వచ్చినప్పటి మన వ్యవసాయం కూడా అనేక మార్పులకు లోనైంది. అయితే ఈ మార్పులు పైకి ప్రస్ఫుటంగా కన్పించవు. వ్యవసాయం మనకు జాతి వ్యాప్తమైన వృత్తి కాబట్టి, మన దేశ జనాభాలో నాలుగింట మూడు వంతుల మందికి ఇది జీవనాధారంగా వుంది కాబట్టి ఇది మన దేశీయులభావాలలో, సాంఘిక సంప్రదాయాలలో, సాంస్కృతిక విధులలో సమ్మిళితం చెంది సుదృఢమైపోయింది. మన ఇతర వృత్తులలో వచ్చిన మార్పులు దీని ప్రభావమును తగ్గించలేక పాయ్యాయి.

రైతు తన వృత్తికి అంటిపెట్టుకొని వుంటున్నాడంటే, నేలను నమ్ముకొని జీవిస్తున్నాడంటే అందుకు అతను భారతదేశ కృషిక సంప్రదాయంలో లీనమైపోయింది.మారలేకపోతున్నాడనీ నిందించి ప్రయోజనం లేదు. దేనిని మనలో కొందరు భారతదేశ కృషికమని రైతును పరిహసిస్తున్నారో ఆ దృక్పథంవల్లనే వ్యవసాయం మన దేశంలో ఒక ముఖ్య వృత్తి అయి, దేశ ఇతర వృత్తికి లేని సుస్థిరతను సంపాదించుకుంది అట్టి దృక్పథంవల్ల మన రైతు కొత్త పద్ధతులను అవలంబించడానికి మొదట విముఖుడుగా కన్పించినప్పటికీ అది ఆచరణ సాధ్యమైనవని అతనికి నమ్మకం కలిగిందంట